# పదేళ్లలో ఖమ్మాన్ని తీర్చిదిద్దా..

- మంత్రిగా ఉండడం వల్లనే రూ.2,500 కోట్ల నిధులు తెచ్చా..
- నియోజకవర్గ చరిత్రలో మునుపెన్నడూ ఇన్ని నిధులు రాలేదు..
- అతడి వల్లనే అభివృద్ధి అని తుమ్మల నిస్సిగ్గుగా చెబుతున్నాడు
- ఎవరు ఎంతటి అభివృద్ధిని చేశారో నగర ప్రజలు గమనించాలి
- డివిజన్ల ఆత్మీయ సమ్మేళనాల్లో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్


మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, నవంబర్ 8: గడిచిన పదేళ్లలో ఖమ్మం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దానని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇక్కడి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండడం వల్లనే నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.2,500 కోట్ల నిధులు తీకురాగలిగానని అన్నారు. ఖమ్మం చరిత్రలో ఈ నియోజకవర్గానికి ఏనాడూ మంతి పదవి రాలేదని, ఇంతటి అభివృద్ధి జరగలేదని అన్నారు. ఖమ్మం నగరంలో బుధవారం పర్యటించిన ఆయన.. 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు అధ్వర్యంలో సారథినగర్‌లో, 26వ డివిజన్ కార్పొరేటర్, మేయర్ నీరజ ఆధ్వర్యంలో చర్చికాంపౌండ్‌లో, 8వ డివిజన్ నేతల ఆధ్వర్యంలో వెలుగుమట్లలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాల్లో ఆయన మాట్లాడారు. 75 ఏళ్లుగా ఖమ్మాన్ని పాలించిన ఏ పార్టీ కూడా ఇంతటి అభివృద్ధిని చేయలేదని అన్నారు. కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసమే వినియోగించుకున్నాయని విమర్శించారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం సబ్బండవర్గాల సంక్షేమ కోసం పనిచేసిందని అన్నారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేసి.. ప్రజల అవసరాల కోసం అనేక వసతులు, సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు. ఫలితంగా గడచిన పదేళ్లలో ఖమ్మం స్వరూపమే మారిపోయిందని అన్నారు. ఇక్కడ జరిగిన అభివృద్ధి ఇతర నగరాలకు మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు. కానీ కొత్తగా వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల.. ఇదంతా తానే చేశానంటూ ప్రజలకు నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నాడని విమర్శించారు. ఇక్కడ ఎవరు ఎంతటి అభివృద్ధిని చేశారో ప్రజలు గమనించాలని కోరారు. గెలవడం కోసం విష ప్రచారం చేస్తున్న వలసవాదులకు ప్రజలు గెట్టిగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. గతంలో ఇక్కడి ప్రజలు తుమ్మలను తరిమికొట్టినా మళ్లీ ఇక్కడికే వచ్చి కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్నాడని దుయ్యబట్టారు. ఖమ్మం అభివృద్ధి కోసం ప్రజలంతా బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆర్‌జేసీ కృష్ణ, కూరాకుల నాగభూషణం, పగడాల నాగరాజు, అమరగాని వెంకన్న, ఖామర్, పోట్ల రామనాథం, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, గౌతమ్ బాబా, వెంకటకృష్ణ, పోట్ల శ్రీకాంత్, అసిఫ్ అహ్మద్, బండ వెంకటేశ్, కన్నం ప్రసన్నకృష్ణ, పిట్టల ప్రవీణ్, బొల్లేపల్లి విజయ్, రవీందర్ పాల్గొన్నారు.

# రూ.వేల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

**బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే 'పినపాక'లో మెరుగైన పాలన**

**13న ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయండి**

**కరకగూడెం మండల ప్రచారంలో ప్రభుత్వ విప్ రేగా**


కరకగూడెం : ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న విప్ రేగా

కరకగూడెం, నవంబర్ 8: రూ.వేల కోట్ల నిధులతో పినపాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ప్రభుత్వ విప్ రేగా కాంతా రావు పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని ఊహించని అభివృద్ధి చేశామని అన్నారు. కరకగూడెం మండలంలో బుధవారం పర్యటించిన ఆయన.. ముత్తారం, కొత్తగూడెం, గొల్లగూడెం, శ్రీరంగాపురం, కొత్తూరు, తుమ్మలగూడెం, పద్మాపురం, చొప్పాల, మొగిలితోగు, అనంతారం గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి గడపగడపకూ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అందించిన సంక్షేమ పథకాలను, మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. మరోసారి బీఆర్ఎస్ గెలిస్తేనే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇందుకోసం ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనకు అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. ఈ నెల 13న బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురంలో జరుగనున్న సీఎం ప్రజా ఆశీర్వాద సభను ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాగా, గ్రామాల్లో విప్ రేగాకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అలాగే గ్రామాల్లోని వనదేవతలకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**పార్టీ గెలుపు కోసం పనిచేయాలి**

బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్తా కష్టపడి పనిచేయాలని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సూచించారు. కరకగూడెం మండలంలో బుధవారం ఆయన పర్యటించిన సందర్భంగా పలు గ్రామాల్లో ఆయా పార్టీలకు చెందిన వారు ప్రభుత్వ విప్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని అన్నారు. కాగా, మండలంలో పలు బాధిత కుటుంబాలను ప్రభుత్వ విప్ రేగా బుధవారం పరామర్శించారు

# 'వనమా' గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- **కొత్తగూడెం మున్సిపల్ సీపీఐ కౌన్సిలర్లకు రాష్ట్ర మంత్రి కేటీఆర్ సూచన**
- **పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సమక్షంలో హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌లో చేరిక**


మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న సీపీఐ కౌన్సిలర్లు

భద్రాద్రి కొత్తగూడెం, నమస్తే తెలంగాణ/ కొత్తగూడెం అర్బన్, నవంబర్ 8: సీపీఐకి కొత్తగూడెంలో ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన సీపీఐ కౌన్సిలర్లు బుధవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను, సీఎం కేసీఆర్ చేస్తున్న సంక్షేమాన్ని చూసి పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. అలాగే, సీపీఐలో కొత్తగూడెం ఎమ్మెల్యే సీటును బీసీకి కేటాయించాలని వారం రోజుల క్రితం మొత్తం ఎనిమిది మంది కౌన్సిలర్లం సీపీఐ అధినాయకత్వాన్ని లేఖను పంపామని, దానిపై అధిష్ఠానం స్పందించకపోవడంతో తాము బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. అనంతరం మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. పార్టీలో చేరిన కౌన్సిలర్లకు సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి వనమా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాస్ రెడ్డి, 1, 16, 18, 30 వార్డుల కౌన్సిలర్లు విజయకుమార్, సత్యనారాయణచారి, మాచర్ల రాజకుమారి, నేరెళ్ల సమైక్య, పట్టణ సహాయ కార్యదర్శి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, ఏఐటీయూసీ పట్టణ కన్వీనర్ నేరెళ్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు అందుకోసమే తామంతా బీఆర్ఎస్‌లో చేరామని, వనమా గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు.

**కూనంనేని నామినేషన్ రోజే..**

పొత్తులో భాగంగా కొత్తగూడెం స్థానాన్ని సీపీఐకి కాంగ్రెస్ కేటాయించింది. దీంతో సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. అదే రోజు సీపీఐకి చెందిన ఐదుగురు కౌన్సిలర్లు బీఆర్ఎస్‌లో చేరడంతో సర్వత్రా చర్చనీయాంశమైంది. అలాగే, సీపీఐ నామినేషన్‌కు కాంగ్రెస్ నాయకులు కూడా డుమ్మా కొట్టారు. కేవలం మాజీ ఎంపీ పొంగులేటి మాత్రం చివరి నిమిషంలో వచ్చి హాజరై వెళ్లిపోయారు. కాంగ్రెస్‌కు చెందిన నాగ సీతారాములు, పోట్ల నాగేశ్వరరావు, పొంగులేటి వర్గానికి చెందిన ఊకంటి గోపాల్‌రావు కూడా సీపీఐ నామినేషన్‌లో పాల్గొనలేదు. దీంతో వారు మద్దతు ఇస్తారా లేక వేరే పార్టీలోకి వెళతారా అనే చర్చ సాగుతోంది.

# దుమ్ముగూడెంలో కాంగ్రెస్‌కు భారీ షాక్

**కొత్తూరు గ్రామం నుంచి బీఆర్ఎస్‌లోకి వంద కుటుంబాలు**


గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావ్

పర్ణశాల, నవంబర్ 8: దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్‌కు భారీ షాక్ తగిలింది. మండలంలోని కొత్తూరు గ్రామంలో బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి తెల్లం వెంకట్రావ్, మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి సమక్షంలో కాంగ్రెస్‌కు చెందిన వంద కుటుంబాల వారు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో పిసోడి ముత్తయ్య, గడ్డం సమ్మయ్య, కట్టం నాగరాజు, దొబ్బుడి రాజులు, కట్టం రాములు, పాయం వెంకటేశ్, కుర్సం రాముడు, కుర్సం ప్రసాద్, పాయం చిన్న వెంకటేశ్, పిసోడి సురేశ్, పిసోడి పెంటయ్య, పాయం భీమరాజు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాయం వెంకటేశ్, తోట రమేశ్ గౌడ్, ఎండీ నవాబ్, ఉబ్బ వేణు, సరియం సీతారామయ్య, కల్లూరి ఆదినారాయణ, ఉబ్బ సంపత్, బాలకృష్ణ, చంటిబాబు, చిన్నబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ

- **మరోసారి గెలిపించండి.. మరింత అభివృద్ధి చేస్తా..**
- **ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు**
- **మండలంలో విస్తృతంగా పర్యటన**
- **గ్రామాల్లో అపూర్వ స్వాగతం పలికిన ఓటర్లు**


ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే 'మెచ్చా'

అశ్వారావుపేట, నవంబర్ 8 : భవిష్యత్ తరాలకు బంగారు బాటలు వేయడం సీఎం కేసీఆర్‌కే సాధ్యమని, నియోజకవర్గంలో అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. సమైక్య పాలనలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతాన్ని స్వరాష్ట్రంలో ఎంతో అభివృద్ధి చేసి, అన్నివర్గాల ప్రజలు, రైతుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని అన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణంతో ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందనిన్నారు. మండలంలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ప్రభుత్వంలో మరింత అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. అర్హులందరికీ మ్యానిఫెస్టోలో పెట్టిన పథకాలు అమలు చేస్తామన్నారు. మాయ మాటలు చెప్పి మభ్యపెట్టేందుకు వచ్చే ప్రతిపక్ష పార్టీలను నమ్మొద్దని సూచించారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి ఆగం కావొద్దని హితవు పలికారు. కారు గుర్తుకు ఓటు వేసి మరింత అభివృద్ధి సాగించుకుందామని, జరుగుతున్న అభివృద్ధిని కొనసాగించుకుందామని కోరారు.

**అడుగడుగునా అపూర్వ స్వాగతం.. :** ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మెచ్చా నాగేశ్వరరావుకు గిరిజన గ్రామాల్లో అడుగడుగునా అపూర్వ స్వాగతం లభించింది. ప్రజలు పూలు చల్లి ఆహ్వానం పలికారు. రెడ్డిగూడెం, సుద్దగోతుల గూడెం, నడిమిరెడ్డిగూడెం, బండారు గుంపు, నారం గుంపు, మేడారం కాలనీ, తిరుమలకుంట కాలనీ, తిరుమలకుంట, మామిళ్ళవారిగూడెం, దిబ్బగూడెం, సున్నంబట్టి, గాడ్రాల, నందిపాడు, ఆసుపాక, తదితర గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నడిమిరెడ్డి గూడెంలో తాగునీటి సమస్యను 'మెచ్చా' దృష్టికి తీసుకురాగా మిషన్ భగీరథ ఏఈకి వెంటనే పరిష్కరించాలని ఫోన్లో ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ బిర్రం వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ జేకేవీ రమణారావు, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి యూఎస్ ప్రకాశ్‌రావు, నాయకులు జుజ్జూరు వెంకన్నబాబు, మందపాటి రాజమోహన్‌రెడ్డి, తాడేపల్లి రవి, కాసాని చంద్రమోహన్, చందా లక్ష్మీనర్సు, ఆయా గ్రామ పంచాయితీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.